క్లుప్తంగా

నేడు 'ఉల్లి' వేలం

దేవరకద్ర: పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం ఉల్లిగడ్డ వేలం నిర్వహించనున్నారు. మూడు రోజులుగా పండుగ సెలవుల తరువాత మార్కెట్‌లో బుధవారం లావాదేవీలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం సీజన్ ప్రారంభం కావడంతో గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున ఉల్లిపాయలను తీసుకువస్తుంటారు. కాగా వేలంలో స్థానిక వ్యాపారులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు పాల్గొంటారు.

గంగాపురంలో ఇసుక..

జడ్చర్ల టౌన్: గంగాపురంలో ఇటీవల సీజ్ చేసిన ఇసుక డంప్‌లను బుధవారం వేలం వేయనున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి ప్రకటించారు. సుమారు 80 ట్రాక్టర్ల (240క్యూబిక్‌మీటర్లు) ఇసుకను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేలం వేస్తున్నట్లు వివరించారు.

మన్యంకొండలో ముగిసిన పాశుర పఠనం

మహబూబ్‌నగర్ రూరల్: మన్యంకొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం పాశుర పఠనం కార్యక్రమం ముగిసింది. ధనుర్మాస సందర్భంగా దేవస్థానంలో నెల రోజుల పాటు ఈ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు దేవస్థానంలో తెల్లవారుజామున వేద పండితులు ఒక్కో పాశురాన్ని పఠించారు. అనంతరం చివరి రోజు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు 30వ చివరి పాశురాన్ని పఠించారు. దీంతో దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా నిర్వహించే పాశుర పఠనం కార్యక్రమం ముగిసింది. అలాగే దిగువకొండ వద్ద ఉన్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్థానంలో కూడ ధనుర్మాస సందర్భంగా నిర్వహించే వివిధ పూజా కార్యక్రమాలు ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

చిన్నచింతకుంట: అప్పంపల్లిలో మాసన్న మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి, బాలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం వృద్ధులకు దుస్తుల పంపిణీ చేపట్టారు. వ్యవస్థాపకులు జి.శంకర్, మాసమ్మ, సభ్యులు కమలాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

అడ్డాకుల: పొన్నకల్‌కి చెందిన రవీంద్రచారీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా... జిల్లా కేంద్రంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడిని ఎమ్మెల్యే జి.మధుసుదన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.



బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మిడ్జిల్‌లో..

క్రీడలతో మానసికోల్లాసం



వెన్నచేడ్‌లో బహుమతులు అందుకొంటున్న విజేతలు

గండేడ్: వెన్నచేడ్‌లో గ్రామస్తుల సహకారంతో మంగళవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ పుల్లారెడ్డి, లాలుకుమార్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ అనంత లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: క్రీడలు యువత భవిష్యత్‌కు పునాది లాంటివని సర్పంచ్‌లు గోపాల్‌గౌడ్, సౌజన్య, బోజమ్మ, తరుణ్, వెంకటేష్ పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రీమియర్ లీగ్‌లు మంగళవారం ముగిసిన సందర్భంగా కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే సోదరుడు దుశ్యంత్‌రెడ్డి రూ. 15 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన యువత, పెద్దలు సీఐగా విధులు నిర్వహిస్తున్న కూచూరి రఘుకుమార్‌ను, పోలీసు ఉద్యోగాలు సాధించిన రాజు, ఉదయ్‌ను సన్మానించారు.

అడ్డాకుల: క్రీడలతో స్నేహభావం, మానసికోల్లాసం పెంపొందుతుందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండలం నిజాలాపూర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో సోమవారం పాల్గొని మాట్లాడారు. పోటీల్లో వర్నె జట్టు విజేతగా నిలిచింది. వారికి ఆల బహుమతులను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, అచ్చాయపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: మండల కేంద్రంతో పాటుగా, మున్ననూర్, రాణిపేట్, వస్పుల గ్రామాల్లో నిర్వహించిన క్రికెట్, ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సుదర్శన్, ఎంపీటీసీ గౌస్, నాయకులు కృష్ణారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెన్నతో వేంకటేశ్వరుడికి అలంకరణ



జడ్చర్ల టౌన్: మకర సంక్రాంతి పురస్కరించుకుని పట్టణంలోని వేంకటేశ్వరుడి మూలవిరాట్‌ను సోమవారం వెన్నతో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. నిత్యం పూలు, ఆభరణాలతో అలంకరించే స్వామిని వెన్నతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అయితే వెన్నలో స్వామిని దర్శించుకున్న భక్తులు తన్మయత్వం పొందారు. కార్యక్రమంలో స్థానికులు, నాయకులు తదితరులు పెద్దెత్తున పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల పరిశీలకుడిగా నాగరాజు

మహబూబ్‌నగర్ క్రీడలు: ఆర్మూర్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైన ఎస్‌జీఎఫ్ అండర్–14 రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు సూరారం జెడ్పీహెచ్‌ఎస్ పీఈటీ బి.నాగరాజు (బాలుర) పరిశీలకుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రాంరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నాగరాజు నియామకంపై జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేశ్‌బాబు, సహాయ కార్యదర్శి వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మోదీ పాలనలోనే దేశ అభివృద్ధి



అవగాహన కల్పిస్తున్న నాయకులు

నవాబుపేట: ప్రధాని మోదీ పాలనలోనే దేశం అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని లోకిరేవు సర్పంచ్ సత్యం, నాయకుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. అలాగే డ్రోన్ ఉపయోగాలను వివరించారు. శ్రీనివాస్, రాము, గురురాజ్, కమ్మరి శ్రీను, శ్రీనివాస్, రాజు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడి సన్నిధిలో జడ్జి

అడ్డాకుల: కందూర్ రామలింగేశ్వరస్వామిని జోగులాంబ జిల్లా జడ్జి కె.కుష సోమవారం దర్శించుకున్నారు. జడ్జికి ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు, పూజలు చేయించారు. ఆలయం వద్ద భక్తులకు సోమవారం సందర్భంగా కందూర్‌కు చెందిన అనంతరెడ్డి, విజయలక్ష్మి అన్నదానం చేశారు.

ఆలయాలు శుభ్రం చేద్దాం

జడ్చర్ల టౌన్: ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఆలయాలను శుభ్రం చేసే కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి.శాంతికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జడ్చర్లలో మాట్లాడారు. జిల్లాకేంద్రంలోని కాటన్‌మిల్ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నట్లు వివరించారు. అయోధ్యలో రాముడి ప్రతిష్ఠాపన శుభసందర్భంగా ప్రజలు తమ శ్రమను విరాళంగా ఇచ్చి ఆలయాలను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.



ఉద్దాల ఊరేగింపు

జడ్చర్ల టౌన్: బాదేపల్లిలో పెద్దగుట్ట వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో శకటోత్సవం నిర్వహించారు. నామాలగుండువద్ద ఉన్న చెన్నకేశవుడికి పూజలు నిర్వహించి బండమీదికృష్ణారెడ్డి ఇంటి నుంచి ప్రత్యేక వాహనంలో ఉద్దాలను ఊరేగింపుగా తీసుకువచ్చి మంటపంలో ఉంచారు. అనంతరం గుట్ట చుట్టూ ట్రాక్టర్లు ఎడ్లబండ్లతో ఊరేగింపు చేశారు. గుట్టకింద ఉన్న ఈదమ్మకు బోనాలు సమర్పించి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. అన్ని గ్రామాల్లోనూ ఆంజనేయస్వామి, శివాలయాల వద్ద ఎడ్ల బండ్ల ఊరేగింపు నిర్వహించారు.





కల్లేపల్లిలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాల్లో డీకే అరుణ, తదితరులు



మాటుబండ తండాలో..



నవాబుపేటలో..

సంబురాల సంక్రాంతి



హన్వాడలో..



నవాబుపేటలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



రాయపల్లిలో..



జైనల్లీపూర్‌లో..



అప్పంపల్లిలో..



జిల్లాకేంద్రంలో..



నవాబుపేటలో శకటోత్సవం



మర్రిచెట్టుతండాలో కలశాల ఊరేగింపు

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా సోమవారం సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. ఆయాగ్రామాలు, మండలకేంద్రాలు, మున్సిపాలిటీల్లో సందడి వాతావరణం నెలకొంది. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని కోడూర్, ధర్మాపూర్, బొక్కలోనిపల్లి, కోటకదిర, రామచంద్రాపూర్, మనికొండ, గాజులపేట, ఇప్పలపల్లి, వెంకటాపూర్, మాచన్‌పల్లి తండా, జైనల్లీపూర్, పోతన్‌పల్లి, అప్పాయిపల్లి, ఓబ్లాయిపల్లి తదితర గ్రామాల్లో సంక్రాంతి వేడుకలు కనులపండువగా జరిగాయి. ఇళ్ల ముందు యువతులు, మహిళలు వేసిన రంగవల్లులు ఆకర్షణీయంగా నిలిచాయి. అదేవిధంగా మంగళవారం కనుమ సందర్భంగా ప్రజలు విందులు, వినోదాల్లో మునిగితేలారు.

హన్వాడ పరిధిలోని గ్రామాల్లో సందడి నెలకొంది. ప్రజలు సోమవారం ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు. మంగళవారం కనుమ పురస్కరించుకుని పిండివంటలు లతో విందులు చేసుకున్నారు.

జడ్చర్లలో సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా సంస్కారభారతి ఆధ్వర్యంలో ఇళ్లవద్ద వేసిన ముగ్గులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మర్రిచెట్టుతండాలో ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిపించారు. ఉత్సవాల్లో భాగంగా తండ పురుషులకు పెట్టిన టగ్ ఆఫ్‌వార్ అలరించింది.

నవాబుపేట పరిధిలోని రుద్రారం, కాకర్లపహాడ్, కాకర్‌జాల్, మరికల్, పోమాల్, ఇప్పటూర్, కొల్లూర్, కొండాపూర్, లింగంపల్లి, కిషన్‌గూడ, బంగ్రంపల్లి, కొత్తపల్లి, చాకలపల్లి గ్రామాల్లో రైతులు దేవాలయాల చుట్టూ ఎద్దుల బండ్లతో శకటోత్సవం నిర్వహించారు. అదేవిధంగా మండలకేంద్రంలో రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

దేవరకద్రలోని గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు.

రాజాపూర్ మండల కేంద్రంతో పాటు తిర్మలాపూర్, కల్లేపల్లి, రాయపల్లి, ఈద్గాన్‌పల్లి, రంగారెడ్డిగూడ తదితర గ్రామాల్లో సోమవారం మకర సంక్రాంతి ఘనంగా నిర్వహించారు. కల్లేపల్లిలో బీజేపీ జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ, సీనియర్ నాయకులు బాలత్రిపురసుందరి దేవీలు పాల్గొన్నారు.

వృథా అవుతున్న తాగునీరు



రోడ్డుపై పారుతున్న నీరు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 32వ వార్డు పరిధిలోని మక్కా మసీదు రోడ్డు వెంట కిలోమీటరు మేర సుమారు మూడు నెలల క్రితమే మిషన్ భగీరథ పథకానికి సంబంధించి కొత్త పైపులైన్ వేశారు. దీని నుంచి ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చినప్పటికీ ఐదు చోట్ల లీకేజీలు ఉన్నాయి. దీంతో తాగునీరు సరఫరా చేసినప్పుడు ఈ రోడ్డు వెంట వృథాగా ఏరులై పారుతోంది. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డుపై నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇక వాహనాల రాకపోకలతో బురదమయంగా మారుతోందని చెబుతున్నారు. ఈ విషయమై ఏఈ పృథ్వీని వివరణ కోరగా ఈ కొత్త లైన్‌కు ఇటీవలే టెస్టింగ్ పూర్తయిందన్నారు. ఇంకా హౌస్ సర్వీస్ కనెక్షన్లను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉందన్నారు. త్వరలోనే అక్కడికి వెళ్లి లీకేజీలు కాకుండా సరిచేస్తామన్నారు.

జైపాల్‌రెడ్డి స్ఫూర్తితో ముందుకెళ్దాం



జేపీఎన్‌సీఈలో జైపాల్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కేంద్ర మాజీ మంత్రి, దివంగత ఎస్.జైపాల్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని పాలమూరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ధర్మాపూర్‌లోని జేపీఎన్‌సీఈలో జైపాల్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జైపాల్‌రెడ్డి సేవలను కొనియాడారు. దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు జి.మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, జేపీఎన్‌సీఈ చైర్మన్ కేఎస్ రవికుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, అధికార ప్రతినిధి జి.హర్షవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు సాహిత్యరంగంలో విశేష కృషి చేసిన ప్రభులింగశాస్త్రి, కరోనా సమయంలో అనాథల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన సామాజిక సేవకుడు రమేష్‌కు స్ఫూర్తి పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జైపాల్‌రెడ్డి జయంతిలో పాల్గొని మాట్లాడారు. కార్యదర్శి వెంకటరామారావు, డైరెక్టర్ వెంకటకిషన్‌రావు, ప్రిన్సిపాల్ డా.సుజీవన్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.వి.ఇ.చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది వి.మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..

మిడ్జిల్: కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత జైపాల్‌రెడ్డి జయంతి మండల కేంద్రంతో పాటుగా, వస్పుల గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. నాయకులు కృష్ణారెడ్డి, వెంకటయ్య, సంపత్, పర్వతాలు, ఉస్మాన్, శివ, ఆదాం, నర్సింహులుగుప్తా, బాలస్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

గంగాపురంలో గోదాదేవి కల్యాణం



కల్యాణం చేస్తున్న పండితులు

జడ్చర్ల టౌన్: మండలంలోని గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో సోమవారం రాత్రి గోదాదేవి కల్యాణం అంగరంగవైభవంగా సాగింది. ఉదయం స్వామి అవబృత స్నాన సేవ జరిపించారు. ఈసందర్భంగా పల్లకీలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు గ్రామంలో ఊరేగించగా ప్రతి ఇంటివద్ద తాంబూలాలతో పండ్లు, పూలు స్వామికి సమర్పించారు. పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం జరిగింది.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షతలు



తిరుమలాపురంలో అక్షతల ఊరేగింపు

చిన్నచింతకుంట: తిరుమలాపురంలో అయోధ్య రాముడి అక్షతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో అక్షతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధుల్లో ఊరేగింపు చేశారు. సర్పంచ్ సత్యన్న, గ్రామస్తులు పుట్ట అంజన్న, భాస్కర్, వెంకటన్న, మహేష్, ధనుంజయ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

భూత్పూర్: మద్దిగట్లలో మంగళవారం అక్షతల పంపిణీ చేపట్టారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.



మద్దిగట్లలో

పాలమూర్ గొప్ప ఉద్యమకారున్ని కోల్పోయింది

జిడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పాలమూర్ గొప్ప ప్రజా ఉద్యమకారున్ని కోల్పోయిందని పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణముదిరాజ్ అన్నారు. పాలమూర్ లేబర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌరస్తాలో ప్రజా ఉద్యమకారుడను మధుకాగుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఆయన విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు శ్రీదేవి, గోపాల్, జక్కగోపాల్, మెట్టుకాడి ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్, పెంటయ్య, భూపతివెంకట్, దినేష్, లక్ష్మణ్, సురేష్, రమేష్, అరుణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.